
## అర్హులైన నిరుపేదలందరికీ రేషన్ కార్డు లు ఇవ్వాలని



జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కొసం
ఖమ్మం
ఆదివారం 19
జనవరి 2025



# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు.

## పలువురు నివాళులర్పించిన ప్రముఖులు.




నట సామ్రాట్,విశ్వవిఖ్యాత నటుడు,మాజీ ముఖ్యమంత్రి,స్వర్గీయ నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి వేడుకలను పట్టణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వా విజయబాబు, కాంగ్రెస్ సీనియర్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి,జోహార్ ఎన్టీఆర్ అంటూ ఘన నివాళి అర్పించారు.



# నాలుగు సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు అర్హుల నుండి నూతన దరఖాస్తుల స్వీకరణ**

**అర్హులు పథకాలకు ఎంపిక కాలేదని ఎవరూ ఆందోళన పడవద్దు**

**నూతన పథకాల అమలుపై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**

గణతంత్ర దినోత్సవం నుంచి ప్రభుత్వం అమలు చేసే నూతన కార్యక్రమాలకు లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, ప్రజలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ వంటి నాలుగు కార్యక్రమాలను ప్రభుత్వం జనవరి 26 నుంచి అమలు చేస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకాలను అందించే బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. గ్రామసభల ద్వారా ఈ పథకాలకు ప్రాథమిక అర్హుల ఎంపిక జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం చేపట్టబోయే నాలుగు కార్యక్రమాలకు అర్హుల ఎంపిక నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, ఈ పథకాలకు ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని వారు ఎవరైనా ఉంటే గ్రామ సభలలో లేదా ఎంపీడీవో, తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రాలలో తమ దరఖాస్తులను సమర్పించవచ్చు..

## నిరుపేదలకు దక్కని చోటు..

# జాబితాలో పేరులేని పేదోళ్లు

సర్వేలో వందలాది మంది దరఖాస్తులు తూతూ మంత్రం

అర్హులైన పేదలందరికీ రూ.12,000/- పథకం వర్తింప చేయాలి.

సీపీఐ(ఎం), నవీన్ రెడ్డి డిమాండ్.. ఎంపీడీవోకి వినతిపత్రం

ఎంపీడీవో ఆఫీస్ ఎదుట సిపిఎ నిరసన

4



## రైతు భరోసా, రేషన్ కార్డు లబ్ధిదారుల ఎంపిక కోసం

# క్షేత్రస్థాయి పరిశీలనలో సమగ్ర వివరాలు సేకరించాలి

**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్**

**జోగులాంబ గద్వాల జనవరి 18** అయిజ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, రేషన్ కార్డు లబ్ధిదారుల ఎంపిక కోసం క్షేత్రస్థాయి పరిశీలనలో సమగ్ర వివరాలు సేకరించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులకు ఆదేశించారు. శనివారం ఐజా తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, రైతు భరోసా, రేషన్ కార్డుల జారీ తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తున్న ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను నిశితంగా పరిశీలన జరిపారు. అర్హులైన లబ్ధిదారులను ఏ ప్రాతిపదికన గుర్తిస్తున్నా రు, ఏయే అంశాలను పరిగణలోకి తీసుకుంటున్నారు. సేకరించిన అంశాలను రిజిస్టర్లలో క్రమపద్ధతిలో నమోదు చేస్తున్నారా? లేదా అని తనిఖీ చేసిన కలెక్టర్,అధికారులకు కీలక సూచనలు చేశారు. ప్రతీ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో ఫీల్డ్ వెరిఫికేషన్ వేగంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరిస్తూ సమగ్ర వివరాలను సేకరించాలని, ఆధార్ కార్డు, ప్రజాపాలన దరఖాస్తులు, సామాజిక ఆర్థిక సర్వే వివరాలతో క్షేత్రస్థాయి పరిశీలన వివరాలను సరిచూసుకోవాలని అన్నారు.రైతు భరోసా పథకానికి సంబంధించి నలా కన్వర్షన్, భూసేకరణ,లే అవుట్, వ్యవసాయానికి యోగ్యంగా లేని భూములను సర్వే నెంబర్ల వారీగా పరిశీలించాలని, భూభారతి (ధరణి) పోర్టల్, గూగుల్ మ్యాప్ ల ఆధారంగా వాస్తవ వివరాలను నిర్ధారణ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. డిజిటల్ సంతకం ఉన్న పట్టా పాస్ బుక్కులకు సంబంధించి కూడా సదరు భూములలో పంటలు సాగు చేస్తున్నారా లేదా అన్నది క్రాప్ బుకింగ్ వివరాల ఆధారంగా పరిశీలన చేయాలన్నారు. వ్యాపార, వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్న భూములను క్షేత్రస్థాయిలో గుర్తించి పూర్తి వివరాలను నమోదు చేసుకోవాలని, వాటిని సంబంధిత పోర్టల్ లో అప్లోడ్ చేయాల్సి ఉంటుందని సూచించారు. సేకరించిన వివరాలను వెంటదివెంట తప్పులు లేకుండా క్రమపద్ధతిలో రిజిస్టర్లలో నమోదు చేసుకోవాలని, తద్వారా



డేటా ఎంట్రీ సమయంలో పొరపాట్లకు అవకాశం ఉండదని అన్నారు. రైతు భరోసా పథకానికి సంబంధించిన వ్యవసాయ యోగ్యమైన భూములకు మాత్రమే రైతు భరోసా వర్తిస్తుందని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఐజా మండలంలోని సర్వే నంబర్లు 913, 930, 518, వడ్డేపల్లి శివారులోని సాగు చేయని భూములను స్వయంగా పరిశీలించారు. కిష్టాపురం గ్రామం లోని పంచాయితి కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసి, కొత్త రేషన్ కార్డుల కోసం అర్హులైన కుటుంబాలను గుర్తించే సమయంలో, పాత కార్డులో కుటుంబ సభ్యుల పేర్లు లేకుండా క్షుణ్ణంగా పరిశీలన జరపాలని అన్నారు. రేషన్ కార్డులలో పేర్ల తొలగింపుతో పాటు కొత్త పేర్లను చేర్చడం వంటివి కూడా చేయాల్సి ఉన్నందున దరఖాస్తుదారుని కుటుంబంలోని సభ్యులందరి వివరాలను సేకరించాలని కలెక్టర్ తెలిపారు. ఎలాంటి గందరగోళం, తప్పిదాలకు ఆస్కారం లేకుండా క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అర్హుల జాబితాల రూపకల్పనలో ఏవైనా సందేహాలు ఉంటే అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు జ్యోతి, ప్రభాకర్, ఎంపీడీఓ వెంకటయ్య,జిల్లా పంచాయతీ అధికారి శ్యాంసుందర్, పౌరసరఫరాల శాఖ అధికారి స్వామి కుమార్, ఆర్.ఐ. లు , ఏఈఓలు, పంచాయతీ సెక్రెటరీ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీలను స్థానిక సంస్థలుగా కాదు..

# స్థానిక ప్రభుత్వాలుగా గుర్తించండి

**పంచాయతీ ఎన్నికలను వెంటనే నిర్వహించండి**

**మున్సిపల్ చైర్మన్లను, నగర మేయర్లను ప్రత్యక్షంగా ప్రజలే ఎన్నుకోవాలి-**

**లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాసు**

**హైదరాబాద్ :** రాజ్యాంగ స్ఫూర్తిగా స్థానిక సంస్థలుగా కాకుండా స్థానిక ప్రభుత్వాలుగా గుర్తించి 73 మరియు 74 రాజ్యాంగ సవరణల ద్వారా సంక్రమించిన అధికారాలను, విధులను, నిధులను, సిబ్బందిని వెంటనే బదిలీ చేయాలని లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాసు డిమాండ్ చేసారు. శనివారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో బహిరంగ లేఖను విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులకు, క్యాబినెట్ మంత్రులకు, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి ఈ- మెయిల్ ద్వారా పంపిన వినతి పత్రంలో కోరారు. ఈ నెల చివరి నాటికి సర్పంచులు, వార్డు సభ్యుల పదవీ కాలం పూర్తయి సంవత్సరం కావొస్తుందని అయినా ప్రభుత్వంలో చలనం లేదని ఇంచార్జుల పాలనకు స్వాతి పలికి



స్థానిక ఎన్నికలను వెంటనే నిర్వహీంచాలని ఆయన డిమాండు చేశారు. గత ప్రభుత్వ హయాంలో స్థానిక వ్యవస్థలను నిర్వీర్యం చేసి ఏం. ఎల్.ఏ రాజ్యం నడిచిందని ఇకనైనా 73,74 రాజ్యాంగ సవరణల ద్వారా సంక్రమించిన అధికారాలను, విధులను, నిధులను మరియు సబ్బందినిని పూర్తి స్థాయిలో వెంటనే బదిలీ చేయాలని తుమ్మనపల్లి డిమాండ్ చేశారు. గ్రామ సర్పంచు లాగానే మున్సిపాలిటీలకు చైర్మన్ లను నగర పాలక కార్పొరేషన్లకు మేయర్లను ప్రజలే ప్రత్యక్షంగా ఎన్నుకొనేలా చట్టాన్ని పునరుద్దరించాలని, పెండింగ్ బిల్లులను పరిష్కరించి చెల్లించాలని, రాష్ట్ర బడ్జెట్లోనే స్థానిక ప్రభుత్వాలకు 50 శాతం నిధులు ఈ బడ్జెట్ లోనే కేటాయించాలని, రాష్ట్ర ఆర్థిక సంఘంను ఏర్పాటు చేయాలని, కేంద్ర ఆర్థిక సంఘం నేరుగా 1/3 వంతు నిధులు స్థానిక ప్రభుత్వాలకు కేటాయించాలని ముఖ్యమంత్రికి పంపిన లేఖలో పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నందిపేట రవిందర్, శ్రీమతి గాజానని, కార్యదర్శులు మల్లాది కిషోర్,శ్రీనివాస వర్మ, పార్థసారధి, యూత్ ఫర్ బెట్టర్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు శివ రామ కృష్ణ, యువసత్తా రాష్ట్ర కన్వీనర్ వరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భారతి మృతికి మువ్వా నివాళి.



**సత్తుపల్లి జనవరి18 ప్రజా జ్యోతి.**

మండల పరిధిలోని సదాశివునిపెట కు చెందిన తుమ్మూరు ప్రతాపరెడ్డి వారి సతీమణి భారతి అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వా విజయబాబు ఆమె మరణ వార్తను తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి మృతదేహానికి నివాళి అర్పించారు. మృతి గల కారణాలు తెలుసుకొని సంతాపం,సానుభూతి వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో కాల్నేని రాజేష్,సాయి,దొడ్డ రాజేంద్రప్రసాద్,కిషోర్ తదితరులు ఉన్నారు.

# నూతనంగా ముత్తుట్ మినీ బ్రాంచ్ ప్రారంభం



**కల్లూరు జనవరి 18(ప్రజా జ్యోతి):**

పట్టణ పరిధిలోని నవీన్ మెడికల్ షాప్ పైన శనివారం నూతనంగా ముత్తుట్ మినీ బ్రాంచ్ ను తెలంగాణ రాష్ట్రా అధికారి మధన్రాజ్,జోనల్ మేనేజర్ సంతోష్ కుమార్ అధ్యక్షతన రీజనల్ మేనేజర్ రాయల ప్రసాద్ బ్రాంచ్ ను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రజల సౌకర్యార్థం ముత్తూట్ బ్రాంచ్ ఏర్పాటు చేయడం జరిగిందని,మండల ప్రజలు బ్రాంచ్ సేవలను వినియోగించుకోవాలని,అతి తక్కువ సమయంలో రుణాలు అందించబడతాయని వారు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ అడ్మిన్ నాగరాజు,కొత్తగూడెం బ్రాంచ్ మేనేజర్ సత్యనారాయణ,ఖమ్మం బ్రాంచ్ మేనేజర్ నాగలక్ష్మి,కల్లూరు బ్రాంచ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు.











**-పలువురు నివాళులర్పించిన ప్రముఖులు.**

**సత్తుపల్లి జనవరి18 ప్రజా జ్యోతి.**

నట సామ్రాట్,విశ్వవిఖ్యాత నటుడు,మాజీ ముఖ్యమంత్రి,స్వర్గీయ నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి వేడుకలను పట్టణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వా విజయబాబు, కాంగ్రెస్ సీనియర్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి,జోహార్ ఎన్టీఆర్ అంటూ ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలుగు రాష్ట్రప్రజలు చిరకాలం గుర్తుంచుకునే ఏకైక తెలుగు ముఖ్యమంత్రి,నందమూరి తారక రామారావు అని, ఆయన 303 చిత్రాల్లో నటించి,తెలుగు అభిమానాన్ని చరిత్రలో లిఖించారని, ఎన్నో పాత్రలలో నటించి,పద్మశ్రీ అవార్డు కైవసం చేసుకున్న మహనీయుడని, ప్రజలకు సేవ చేసేందుకు 1982లో ప్రత్యామ్నంగా పార్టీ ఉండాలని తెలుగుదేశం పార్టీని స్థాపించిన మొదటి విడతలోనే ముఖ్యమంత్రి అయిన, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలు గుర్తుంచుకునేలా సీఎం బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టినాటి నుంచి పేద ప్రజలకు రూపాయికి కిలో బియ్యం, కూడు,గూడు,నీడ, వృద్ధాప్య పెన్షన్, రైతులకు 50 రూపాయలకే కరెంటు మోటర్, మహిళలకు సమాన ఆస్తి హక్కు, జనతా వస్త్రాలు వంటివి ప్రజా సంక్షేమం కోసం ఎన్నో ఏర్పాటు చేశారు అని, నిరుపేదల కోసమే సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసినారని అన్నారు. ప్రజలకు మరింత సేవలు చేసేందుకు మండల వ్యవస్థని పొందించిన చిరస్మరణీయుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, కాంగ్రెస్ మండల,పట్టణ అధ్యక్షులు శివవేణు,గాదె చెన్నారావు,మట్టా ప్రసాద్, మట్టా చెన్నారావు, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, కొత్తూరి ఉమామహేశ్వరరావు, వల్లభనేని పవన్, వేణు, వినుకొండ కృష్ణ,కొప్పుల నరేందర్ రెడ్డి, కమల్ పాషా, మానుకోట ప్రసాద్,వంగరి రాకేష్,యూనిస్,రఫీ, గఫార్, పోట్రు వెంకట రామారావు, దొడ్డ రాజేంద్రప్రసాద్, దొడ్డా శ్రీనివాసరావు, కొత్తూరు కోటేశ్వరరావు, సాయి, కాంగ్రెస్ నాయకులు, తెలుగుదేశం పార్టీ అభిమానులు విరివిగా పాల్గొన్నారు.

# మండలంలో ఎమ్మెల్యే విస్తృత పర్యటన.







**-ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళులు.**

**కారేపల్లి,జనవరి 18, ప్రజా జ్యోతి:**

సింగరేణి మండలంలో వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ శనివారం విస్తృతంగా పర్యటించారు. మండల పరిధిలోని కమలాపురంలో ఏర్పాటుచేసిన నందమూరి తారక రామారావు29వ వర్ధంతి సభకు హాజరై,ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సామాజికంగా రాజకీయంగా వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం మహిళల సమాన హక్కుల కోసం కృషి చేసిన మహానేత ఎన్టీఆర్ అని ఎమ్మెల్యే కొనియాడారు. అనంతరం కారేపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో ముచ్చటించారు. ఇటీవల భాగ్యనగర్ తండాలో మృతి చెందిన సింగరేణి మండలం మొట్టమొదటి మాజీ ఎంపిటిసి రాములు దశదినకర్మలకు హాజరై వారి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీఎం పిఆర్ఓ దూదిపాల్ల విజయ్ కుమార్, రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల,జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు,సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు,నాయకులు రామ్మూర్తి నాయక్, ఎండి యాకుబ్ అలీ,గుగలోతు శ్రీను నాయక్,మల్లెల నాగేశ్వరరావు, మైనార్టీ సెల్ అధ్యక్షులు తాజుద్దీన్,చాగంటి కోటయ్య, ముప్పారపు వెంకయ్య,వడ్డే అనంతయ్య,గుత్తా గంగయ్య,వడ్డే కోటయ్య,వడ్డే రంగారావు,రేపాల సతీష్,వడ్డే సంపత్,చాగంటి లక్ష్మీనారాయణ, మండెపూడి కోటి,మాజీ ఎంపీటీసీ పాండ్యా నాయక్,మాజి సర్పంచ్ పద్మ మంగ్యా నాయక్,రామారావు,శ్రీను పలువురు మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ నేతలు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఖమ్మం నగరంలో నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది, ఎన్టీఆర్ వెండితెరపై అందాల రాముడైన కొంటె కృష్ణుడైన ఏడుకొండలవాడైన ఇలా ఏ పాత్ర అయినా ఆయన చేస్తేనే ఆ పాత్రకు నిండుతనం వస్తుంది కేవలం సినిమాలోనే కాదు రాజకీయాల్లో అతి తక్కువ సమయంలోనే సంచలనం సృష్టించారు 13 ఏళ్ల రాజకీయ జీవితంలో మూడుసార్లు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు రెండు రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని తీసుకొచ్చి పేదవాడి కడుపు నింపిన మహానియుడు నందమూరి బడుగు బలహీన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యం కల్పించి తండ్రి సంపాదించిన ఆస్తిలో కూతుర్లకు కూడ సమాన వాట ఇవ్వాలని హక్కుని కలిపిస్తు ,పటేల్ పట్వారి వ్యవస్థను నిర్మూలించిన పాలనా దక్షుడు నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఖమ్మం నగరంలో మాజీ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోనే ఎక్కడా లేనివిధంగా ఖమ్మం లకారం ట్యాంక్ బండపై ఏర్పాటు చేసుకున్న నందమూరి తారక రామారావు విగ్రహానికి నివాళులర్పించి అనంతరం ఎన్టీఆర్ సర్కిల్ నందు ఉన్నటువంటి ఎన్టీఆర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దలు మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషయ్య ,మాజీ సుడా చెర్మన్ బచ్చు విజయ్ ,మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్



కార్పొరేటర్ కర్నాటి కృష్ణ , డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బూల్, కార్పొరేటర్లు మోతారపు శ్రావణి సుధాకర్ , నాగళ్ళ కోటి, కూరాకుల వల్లరాజు, దండా జ్యోతి రెడ్డి, చిరుమామిళ్ల లక్ష్మీ నాగేశ్వరరావు,మాజీ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ వేక్తిగత సహాయకుడు కిరణ్ ,జిల్లా మహిళా నాయకురాలు కొల్లు పద్మ ,వల్లభనేని రామారావు,గొల్లపుడి హరికృష్ణ , ,నగర ప్రచార కార్యదర్శి షకిన,మాటేటి కిరణ్ ,నిరోషా,మొరంపుడి సాయి,ఉస్మాన్ ,వాంకుడోతు సురేష్ ,వీరేందర్,అశోక్ మాధవరావు,నెమలి కిషోర్,తిరుమల్ ,వెంకట్ ,శైలజ జమీల్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ కు ఘన నివాళి



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా శనివారం ఖమ్మం నగరంలోని శ్రీనివాస్ నగర్ నూతన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అనంతరం ఆకార బావి సెంటర్ లో పెనుగొండ ఉపేందర్ వారి మిత్రబృందం ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమం లో పాల్గొనడంజరిగింది అనంతరం గత వంద రోజులుగా కాల్వ ఒడ్డు ప్రాంతంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ నిర్వహకుడు నల్లమల్ల రంజిత ఆధ్వర్యంలో సుమారు 1000 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో కూరపాటి మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆశాజ్యోతి ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు అన్నారు ఆయన చేపట్టిన బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎన్నో



కార్యక్రమాలు నిర్వహించి పేద ప్రజల సంక్షేమం కోసం ఎంతో కృషి చేశారన్నారు ఆ బాటలోనే ఈరోజు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పయనించడం వల్లనే తెలుగు రాష్ట్రాల్లో అభివృద్ధి చెరవేగంగా చెందుతుందని తద్వారా తెలుగు రాష్ట్రాలు ఎప్పటికీ తెలుగుదేశం పార్టీని ఎన్టీ రామారావుది మర్చిపోలేరు అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గగుత్తా సీతయ్య వడ్డం విజయ్ పెనుగొండ ఉపేందర్ గుండెపిండి నాగేశ్వ రావుసానబోయిన శ్రీనివాస్ గౌడ్ తలపనేని జయరాం నా గండ్ల మురళిమేకల సత్యవతి తాళ్లూరి శ్రీనివాస్ కందిబండ నరసింహారావు బాతరాజు కనకయ్య రాటకొండ అశోక్ ఎస్వీ రమణ తాడిశెట్టి స్వాతి రంగిశెట్టి మంగమ్మ సౌలం లావణ్య వాడపల్లి బిక్షపతి తదితరులు ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన నవోదయ ప్రవేశ పరీక్ష



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం జిల్లా పాలేరు లో జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరవ తరగతి ప్రవేశం కొరకు మధిర టీవీఎం ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించినటువంటి ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ తెలియజేశారు. ఈ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న మధిర టీవీఎం సెంటర్ నందు 155 మంది విద్యార్థులకు 124 మంది హాజరు కాగా 31 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. నవోదయ ప్రవేశ పరీక్ష సెంటర్ పేరు తప్పుగా నమోదు అయినప్పటికీ మీడియా మిత్రుల సహకారంతో విద్యార్థులందరూ సకాలంలో పరీక్షకు హాజరు కావడం జరిగిందని ఎంఈఓ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. నవోదయ ప్రవేశ పరీక్ష సజావుగా నిర్వహణకు తోడ్పడిన ఇన్విజినేటర్లకు ఆఫీస్ సిబ్బందికి, ఆరోగ్య కార్యకర్తలకి, పోలీస్ సిబ్బందికి, మీడియా మిత్రులకు చీఫ్ సూపరింటెండెంట్ మేడేపల్లి శ్రీనివాసరావు,సెంటర్ అబ్జర్వర్ టీ జ్యోతి, ఎగ్జామ్ బ్రాంచ్ నిర్వాహకులు విశ్వనాదంలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

# ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం

-నల్లమల్ల రంజిత్
ప్రతినిధి ప్రజా జ్యోతి



ఖమ్మం నగరంలోని కాల్వ ఒడ్డు అన్న విగ్రహం నందు ఎన్.బి.కె సేవాసమితి నల్లమల రంజిత్ ఆధ్వర్యంలో గత 100 రోజులుగా నిర్వహించబడుతున్న అన్న క్యాంటీన్ లో స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా భారీ అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిలిఫ్ హాస్పిటల్ మేనేజింగ్ మేనేజింగ్ డైరెక్టర్ మేడంపూడి రమజ్యోతి గారు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు... అనంతరం 1000 మందికి అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది అనంతరం మాట్లాడుతూ తెలుగుజాతి ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు అని ఆయన ప్రవేశపెట్టిన పథకాలు పేద ప్రజలకు ఈరోజు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని కొనియాడారు ఈ కార్యక్రమంలో గత వంద రోజులుగా నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ నిర్వాహకుడు నల్లమల రంజిత్ ని అభినందించడం జరిగింది కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గుత్తా సీతయ్య, తాళ్లూరి శ్రీనివాస్, సానబోయిన శ్రీనివాస్, నున్నా నవీన్ చౌదరి, డాక్టర్ కావ్య చందు, మేకల సత్యవతి, తాడిశెట్టి స్వాతి, రంగిశెట్టి మంగమ్మ, సౌలం లావణ్య, ఆంజనేయులు,పాపారావు, కైలేశ్వర రావు, గోపి,శేఖర్, చెరుకూరి రాహుల్,వినయ్,వికాస్,శంకర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపాల్టీ ఏర్పాటు పై ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్య సురేష్ నాయక్ హర్షం

పాలేరు జనవరి18 ప్రజా జ్యోతి



ఖమ్మం రూరల్ మండలంలోని కొన్ని గ్రామాలను విడదీసి ఏదులాపురం మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడం పై జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్య సురేష్ నాయక్ హర్షం వ్యక్తం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంచి పరిణామం చోటు చేసుకుందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో మున్సిపాలిటీ ఉండి ఒక్క పాలేరు నియోజకవర్గంలోనే లేదన్నారు. దాన్ని గుర్తించిన మంత్రి పొంగులేటి తీసుకున్న నిర్ణయంపై మున్సిపాలిటీలోని గ్రామాల ప్రజల సైతం ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. మునిసిపాలిటీ నుంచి వచ్చే నిధుల ద్వారా అభివృద్ధి జోడెద్దుల గుర్రంలా పరిగెడుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ ప్రకారం త్వరితగతిన మున్సిపాలిటీ ఏర్పాటు చేసి కార్యాలయాన్ని నిర్మించాల్సిందిగా అధికారులను కోరారు. ఇంత గొప్ప నిర్ణయం తీసుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్టు పేర్కొన్నారు. మండలాభివృద్ధికి నిధులు కేటాయించాలని వినతి.కారేపల్లి, జనవరి 18 ప్రజా జ్యోతి: రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి ని ఖమ్మం క్యాంప్ కార్యాలయంలో శనివారం సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్చం అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మండలంలో సీసీ రోడ్లు, స్థానిక అభివృద్ధి పనుల కొరకు రాజ్యసభ నిధులు కేటాయించాలని కోరుతూ వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఉసిరికాయలపల్లి కి చెందిన మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్లు, పోలంపల్లి మాజీ సర్పంచ్ ధారావత్ భద్రునాయక్ పాల్గొన్నారు.

## మండలాభివృద్ధికి నిధులు కేటాయించాలని వినతి

కారేపల్లి, జనవరి 18 ప్రజా జ్యోతి:



రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి ని ఖమ్మం క్యాంప్ కార్యాలయంలో శనివారం సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్చం అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మండలంలో సీసీ రోడ్లు, స్థానిక అభివృద్ధి పనుల కొరకు రాజ్యసభ నిధులు కేటాయించాలని కోరుతూ వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఉసిరికాయలపల్లి కి చెందిన మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్లు, పోలంపల్లి మాజీ సర్పంచ్ ధారావత్ భద్రునాయక్ పాల్గొన్నారు.

## తల్లాడ మండల ఫోటో, వీడియో గ్రాఫర్ల అధ్యక్షులుగా గుమ్మా రామకృష్ణ..

తల్లాడ, జనవరి 17 (ప్రజా జ్యోతి న్యూస్):



తల్లాడ మండల ఫోటోగ్రాఫర్ల అధ్యక్ష ఎన్నికలు శనివారం నియమించారు. తల్లాడ మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ నూతన అధ్యక్షుడిగా గుమ్మా రామకృష్ణను, కార్యదర్శిగా ఐలూరి రామ శశే రెడ్డి, కోశాధికారిగా రుద్రాక్ష సురేష్ ను ఎన్నుకున్నారు. సందర్భంగా స్టేట్ ప్రెసిడెంట్ ఎస్.కె అధ్యక్షతన వారిచే ప్రమాణస్వీకారాలు చేయించి. అసోసియేషన్ పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ కార్యదర్శి నాగేశ్వరరావు, తల్లాడ మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ పాల్గొన్నారు.

# కమలాపురంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు.





-ముగ్గుల పోటీలు, అన్నదాన కార్యక్రమాలు.

కారేపల్లి,జనవరి 18,ప్రజా జ్యోతి:

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలు సింగరేణి మండల పరిధిలోని కమలాపురంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కమలాపురం నివాసి దూదిపాల్ల భాస్కరరావు ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు, యువకులకు క్రికెట్ కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావు హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజమే దేవాలయం,ప్రజలే దేవుళ్ళు అని చాటుతు తెలుగువారి ప్రభావాన్ని,వైభవాన్ని గుర్తు చేస్తూ వారిలో ఆత్మ విశ్వాసం నింపుతూ రాష్ట్రం అంతట ఉపన్యాసాలు ఇస్తూ పర్యటించారని అన్నారు.బీసీ, ఎస్సీ,ఎస్టీ,ముస్లిం మైనారిటీల బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారాన్ని తెచ్చిన మహానుభావుడు నందమూరి తారక రామారావు అని కొనియాడారు. అంతేకాకుండా..రెండు రూపాయలకే కిలో బియ్యం, పేదలకు ఇళ్ల నిర్మాణాలు,జనత వస్త్రాలు,వృద్ధాప్య పింఛన్లు,50 రూపాయలకే హార్స్ పవర్ విద్యుత్తు , మండల రెవెన్యూ కార్యాలయాలు ఇలా ఎన్నో కార్యక్రమాలు ప్రజల వద్దకు పాలన తెచ్చారన్నారు.మరోవైపు సినీ రంగానికి,రాజకీయ రంగానికి వన్నెతెచ్చిన ప్రజా నాయకుడు నందమూరి తారక రామారావు అని పేర్కొన్నారు.అనంతరం ముగ్గుల



పోటీల్లో ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను సంక స్వాతి,చాగంటి రజిత,సంక సింధులకు బహుమతులను అందజేశారు.తదుపరి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సీఎం ఆఫీస్ పిఆర్ఓ దూదిపాళ్ల విజయకుమార్,చాగంటి కోటయ్య, ముప్పారపు వెంకయ్య,వడ్డే అనంతయ్య,గుత్తా గంగయ్య,వడ్డే కోటయ్య,వడ్డే రంగారావు,రేపాల సతీష్,వడ్డే సంపత్,చాగంటి లక్ష్మీనారాయణ, మండెపూడి కోటి,పలువురు మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ కు ఘన నివాళి

– బిజెపి జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ ఈ సందర్భంగా గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ తెలుగువారి ఖ్యాతిని ప్రపంచ నలుమూలల తెలియజేసిన మహనీయుడు స్వర్గీయ ఎన్టీఆర్ ని రాజకీయాలలో నిజాయితీకి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన మహానుభావుడని బడుగు బలహీనవర్గాల కోసం అహర్నిశలు కృషిచేసిన గొప్ప సంస్కర్త అని అటువంటి మహానాయకుడు మన తెలుగువాడు కావటం మనందరి అదృష్టమని అటువంటి నాయకుని పైన కూడా ఈ రోజుల్లో ఉన్న నాయకులు అవాకులు చవాకులు పేలుతున్నారని ఎంఐఎం ఎమ్మెల్యేగా ఉన్న అక్బరుద్దీన్ ఓవైసీ గతంలో ఒక సందర్భంలో మాట్లాడుతూ ఎన్టీఆర్ ఘాటును తొలగిస్తామని అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆ సందర్భంలో భారతీయ జనతా పార్టీ స్పందిస్తూ ఎన్టీఆర్ ఘాటును తొలగించే ప్రయత్నం చేసినట్లయితే దారుసలామును కూల్చివేస్తామని బండి సంజయ్ చెప్పినటువంటి వ్యాఖ్యలు గుర్తు చేశారు, అదేవిధంగా మునుగోడు ఎమ్మెల్యే గా ఉన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ ఘాటును తొలగించాలని వివాదాస్పద వ్యాఖ్యలు చేయటం చూస్తా ఉంటే కాంగ్రెస్ పార్టీ దివాలా కోరు రాజకీయాలకు ఇది ఒక నిదర్శనంగా ఉందని మహనీయులపై వ్యాఖ్యలు చేసేటప్పుడు ఆలోచించి మాట్లాడాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శిలు శ్యామ్ రాథోడ్, నున్న రవికుమార్, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, వైరా అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరు కోటేశ్వరరావు, ఖమ్మం టూ టౌన్ అధ్యక్షులు ధనాకుల వెంకటనారాయణ యాదవ్, జిల్లా నాయకులు భద్రం, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రేఖా సత్యనారాయణ యాదవ్, ఎడ్యుకేషన్ సెల్ జిల్లా కన్వీనర్ ఆచంటి కోటేశ్వరరావు, వన్ టౌన్ ప్రధాన కార్యదర్శి డికొండ శ్యామ్,ఖమ్మం త్రీ టౌన్ ఉపాధ్యక్షులు దార్ల శంకర్ గౌడ్, ఖమ్మం అర్బన్ టౌన్ ప్రధాన కార్యదర్శి వల్లాల రమేష్, జిల్లా నాయకులు అనగాని రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు దక్కని చోటు,,జాబితాలో పేరులేని పేదోళ్లు





-సర్వేలో వందలాది మంది దరఖాస్తులు తూతూ మంత్రం
-అర్హులైన పేదలందరికీ రూ.12,000/- పథకం వర్తింప చేయాలి.
-సీపీఐ(ఎం), నవీన్ రెడ్డి డిమాండ్
-ఎంపీడీవో ఆఫీస్ ఎదుట సిపిఎ నిరసన
-ఎంపీడీవోకి వినతిపత్రం

రఘునాథ పాలెం ప్రజా జ్యోతి

మండల పరిధిలోని 37 గ్రామపంచాయతీలో రైతు భరోసా వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయల పథకం అర్హుల జాబితా లీస్ట్ ని ప్రకటనలో నిరుపేద వ్యవసాయ కూలీలకు స్థానం లేకుండా పోయిందని సీపీఐ(ఎం) రఘునాథపాలెం మండల కార్యదర్శి ఎస్.నవీన్ రెడ్డి విమర్శించారు. శనివారం వ్యవసాయ కూలీలతో కలిసి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రఘునాథపాలెం మండల ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని తెలియజేశారు. అనంతరం ఎంపీడీవోకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ నవీన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో మండలంలో వ్యవసాయ కూలీలు వేలాదిమంది పథకం కోసం దరఖాస్తు చేసుకున్నారని కానీ అమల్లోకి వచ్చేనాటికి ఊరికి 20, 30 పేర్లు మాత్రమే అర్హత పేర్లుగా ప్రకటించారని వారన్నారు. ఉపాధి హామీ పథకం పని దినాలను సాకుగా చూపెడుతూ అర్హులైన కూలీలందరును ఈ పథకం నుండి అనర్హతగా మార్చారని వారన్నారు. జింకల తండ గ్రామంలో సెంటు భూమి కూడా లేని నిరుపేదలను ఈ పథకంలో చేర్చలేదన్నారు. దీనిపై అధికారులు అడగ ఉపాధి హామీ పనులు మీరు చేయలేదని సమాధానం ఇస్తున్నారన్నారు. కానీ ఆ గ్రామంలో పేదలందరికీ ఉపాధి హామీ కార్డులు ఉన్నాయి. ఉపాధి పనులకు చేశారని,,,కానీ వాళ్లకి ప్లే స్లిప్పులు ఇవ్వలేదన్నారు. కానీ వారు పనులు చేసి ఉన్నారని తెలియజేశారు. గత సంవత్సర కాలంగా వాళ్ళ చేసిన పనుల యొక్క రోజుల యొక్క లిస్టు ప్రకటించమని అడిగితే మా వద్ద లేదని బుకాయిస్తున్నారని వారు విమర్శించారు. ప్రభుత్వం పెట్టిన నిబంధనలకు అనుగుణంగా అర్హత కలిగి ఉన్నప్పటికీ వారిని జాబితాలో చేర్చకపోవడం ముమ్మాటికి సరైన పద్ధతి కాదని అన్నారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొని ఉన్నదని వారన్నారు. స్థానిక వ్యవసాయ మంత్రి ఈ సమస్యపై దృష్టి సారించి జరుగుతున్న తప్పులను సవరించి అర్హులైన పేదలందరికీ పథకాన్ని అమలయ్యే విధంగా చూడాలని కోరారు. భవిష్యత్తులో ఈ సమస్య పైన ఆందోళన పోరాటాలు చేయనున్నట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూచిపూడి నరేష్, షేక్ రహీం, మైబు, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

# అన్న నందమూరి తారక రామారావు కి ఘన నివాళి

మధిర ఆర్సి ప్రజా జ్యోతి

శనివారం ఉదయం 10 గంటలకు మధిర టౌన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు అధ్యక్షతన, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నట విఖ్యాత నటసార్వభౌమ డాక్టర్ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని మధిర టౌన్ లో పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఆఫీసులోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలు లేసి నివాళులర్పించారు, జిలుగుమాడు లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలు వేసిన వాళ్ళు అర్పించారు, బంజారా కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, ఎన్టీఆర్ సర్కిల్ లో, అంబేద్కర్ సెంటర్లో, చేకూరి బాబురావు ఇంటి ముందున్న ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలు వేసిన వాళ్ళు అర్పించారు, అంబేద్కర్ సెంటర్లో పులిహార ప్యాకెట్లు పంపిణీ చేశారు, చేకూరి శేఖర్ బాబు, మేడేపల్లి రాణి, వార్డు కౌన్సిలర్ వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు, వీరమాచినేని నాగ సులోచన, వంగాల రామకోటి,టౌన్ కార్యదర్శి చెరుకూరి కృష్ణారావులు మాట్లాడుతూ, బడుగు, బలహీనవర్గాలకు, అట్టడుగు వర్గాలకు, న్యాయం చేయాలని ఉద్దేశంతోటి పార్టీని స్థాపించారని పేదవానికి ఉంటానికి ఇల్లు తింటానికి తిండి కట్టుకోవడానికి బట్ట అనే ఉద్దేశ్యంతోటే వారికి అందించారు. ఆడవారికి ఆస్తులు హక్కు, బడుగు బలహీన వర్గాల వారికి రాజకీయ అవకాశాలు, కల్పించారని పేర్కొన్నారు. అన్నగారి ఆశయ సాధనకై మాన్య నారా చంద్రబాబునాయుడు ఆశయాలను సాధిస్తూ ముందుకు వెళ్తున్నారని, ఆంధ్రప్రదేశ్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిందని తెలంగాణలో కూడా తెలుగుదేశం పార్టీ కీలకం కాబోతుందని పేర్కొన్నారు. అన్న ఎన్టీఆర్ జయంతి,వర్ధంతి లను రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా జరపాలని, కేంద్ర ప్రభుత్వం ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కలిసొచ్చే పార్టీలతో కలిసి ప్రత్యక్షంగా పోటీ చేయాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మారేడు పుల్లారావు, మాదల



నరసింహారావు, పోతినేని కోటేశ్వరరావు, మౌళి, జిల్లా నాయకురాలు కోనేరు రాణి, కొండ మోహన్ రావు, మైనేడ్ జగన్మోహన్ రావు, గడ్డం మల్లికార్జునరావు, ఎలమంచిలి శివ, హనుమోలు సతీష్, గడ్డం రమేష్, మేడ వెంకటేశ్వరావు, పాశం రామనాథం, వాసిరెడ్డి ఈశ్వరరావు, గూడెల్లి నాగయ్య, జమ్మల కోటేశ్వరరావు, చేకూరి రవి, జటారి ముసలి, నాగేంద్ర, సుంచు, వెంకటేశ్వరరావు, అంగడాల గోపి, చెట్టు వెంకటేశ్వర్లు, వేల్పుల కొండ, రావూరి రంగయ్య, కృష్ణమూర్తిగారు, భరత్, ఇంకా ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ చౌక దుకాణాలకు ఇచ్చే సన్న బియ్యన్ని పరీశీలించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

-డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్..





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

మండలం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు, విద్యార్థులకు,హాస్టల్ విద్యార్థులకు అందించే సన్న బియ్యంని సివిల్ సప్లై ద్వారా గిడ్డంగుల గోదాముల లో నిల్వ చేస్తున్నారు..అట్టి నిల్వలను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ తో కలిసి పరిశీలించారు..ఈ కార్యక్రమంలో జిల్లా ఓబిసి సెల్ ఉపాధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# అనాధ మృతదేహానికి అంత్యక్రియలు



మధిర ఆర్సి ప్రజా జ్యోతి

అనాధ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించిన ఎర్రుపాలెం పోలీసులు మరియు ఆర్కే ఫౌండేషన్ డాక్టర్ .రామకృష్ణ మూడు రోజుల క్రితం ఎర్రుపాలెం గురుకుల పాఠశాల వద్ద అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తిని ఆసుపత్రికి తరలిస్తూ ఉండగా మార్గమధ్యంలో మృతి చెందగా. మూడు రోజుల అనంతరం బంధువులు ఎవరు రాకపోవడంతో అట్టి మృతదేహాన్ని ఈరోజు పోస్టుమార్టం అనంతరం ఎర్రుపాలెం ఎస్సై వెంకటేష్, సిబ్బంది సమక్షంలో ఆర్కే ఫౌండేషన్ దోర్నాల రామకృష్ణ జ్యోతి సుదర్శన్,గణేష్ ల సహకారంతో అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది. ఎన్నో అనాధ మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహిస్తూ అనాధల పాలిట దేవుడుగా సహాయం అందిస్తున్న ఆర్కే ఫౌండేషన్ దోర్నాల రామకృష్ణ జ్యోతి లను పట్టణానికి చెందిన పలువురు అభినందించారు.

# అంజలికి నివాళులర్పించిన గ్రామ కాంగ్రెస్ నాయకులు..



**తల్లాడ, జనవరి 18 (ప్రజా జ్యోతి న్యూస్):**

మిట్టపల్లి గ్రామానికి చెందిన మాగంటి అంజలి అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ నాయకులు పోట్రు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ కృష్ణయ్య అంజలి గృహానికి విచ్చేసి ఆమె మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.భర్త నరసింహారావును ఓదార్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈ ఎముకపాటి అప్పారావు, జంగా సిద్ధారెడ్డి, మాగంటి శ్రీనివాసరావు, మేడి నాగేశ్వరరావు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

# దివ్యాంగుడికి వీల్ చైర్ వితరణ...

**-జోనెబోయిన చారిటబుల్ ట్రస్ట్**



**పెనుబల్లి, జనవరి 18, ప్రజాజ్యోతి :**

పెనుబల్లి మండల పరిధిలోని పాతకారాయిగూడెం తండాకు చెందిన గుగులోతు భద్రు కు చిన్నతనం నుండి ఒక కాలు పనిచేయకపోయిన కష్టపడి డిగ్రీ పూర్తి చేసి బిఈడీ కోర్సులో జాయిన్ అయ్యాడు. కోర్సు పూర్తిచేసే సమయానికి రెండవ కాలు కూడా చచ్చుపడిపోయి మంచానికే పరిమితం అయ్యాడు. దీనితో పరీక్షలు రాయలేక బిఈడీ కోర్సు పూర్తిచేయలేదు. పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోగా అధికారులు మంజూరు చేయలేదు. తన భార్య కూలీ కి వెళితేకానీ ఇంట్లో పూటగడవని పరిస్థితి. తనకు వీల్ చైర్ అవసరం వుందని మండాలపాడు గ్రామానికి చెందిన జోనెబోయిన అన్నపూర్ణ ని సంప్రదించగా తను నిర్వహించే జోనేబోయిన చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 7 వేలు రూపాయలు విలువైన వీల్చైర్ ను శనివారం భద్రు భార్య క్రిష్ణవేణి కి అందజేశారు. తమ కూతురు చదువుకుటుందని ఆర్థిక స్థోమతలేని తమ కుటుంబాన్ని దాతలు ఎవరైనా ఆదుకోవాలని భద్రు కుటుంబ సభ్యులు కోరారు.

# ప్రాణాపాయ స్థితిలో ఉన్న కొట్టుమిట్టాడుతున్న రోగి వెంకటేశ్వర్లు కు అండగా ఉంటాం.

**-మున్నూరుకాపు సంఘం ఖమ్మం జిల్లా కమిటీ.**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**



పెద్దపేగు మార్పిడి శాస్త్ర చికిత్స చేయించుకుని ఖమ్మంలోని ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న పెంటికల వెంకటేశ్వర్లు కు,ఆయన కుటుంబానికి అండగా ఉంటామని మున్నూరుకాపు సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా కమిటీ నేతలు ప్రకటించారు.శనివారం ఖమ్మంలోని ఆరోగ్య హాస్పిటల్ లో కోమ దశలో ఉన్న రోగిని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ,జిల్లా అధ్యక్షులు పార నాగేశ్వరరావు, సంఘం సీనియర్ నాయకులు తోట రామారావు, పట్టణ అధ్యక్షులు మదూరి పూర్ణ, సంఘం నాయకులు ముత్యం ఉప్పలరావు,జిల్లా కాంగ్రెస్ నాయకులు తాళ్లూరి హన్మంతరావు, బిఆర్ఎస్ నాయకులు గుండ్లపల్లి శేషగిరిరావు,ఖమ్మం జిల్లా కొనిజర్ల మండల సీపీఐ నాయకులు పెదమళ్ల వెంకటేశ్వరరావు, ఆదర్శ ఉపాధ్యాయుడు లేడిబోయిన గోపాల్ రావు తదితరులు పరామర్శించారు. రోగి వెంకటేశ్వర్లు కు అండగా ఉంటామని ప్రకటించారు. అలాగే భార్య,బిడ్డలను ఓదార్చారు.ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం తనికేళ్ల గ్రామానికి చెందిన పెంటికల వెంకటేశ్వర్లు సూతరి కూలీగా పనిచేస్తూ,తన భార్య ఇద్దరూ ఆడపిల్లలను పోషిస్తున్నారు.15 రోజుల క్రితం అనారోగ్య స్థితిలో ఖమ్మంలోని ఆరోగ్య హాస్పిటల్ లో జాయిన్ అయ్యాడు.డాక్టర్లు వైద్య పరీక్షలు చేసి తక్షణమే పెద్ద పేగు మార్పిడి శాస్త్ర చికిత్స చేశారు.ఐదుగురు డాక్టర్ల బృందం ఐదు గంటలు శ్రమించి చెడిపోయిన పెద్ద పేగు ను తొలగించేశారు. వైద్యానికిజి అత్యధిక ఖర్చు కావడంతో ఆరోగ్య హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ సుమంత్ మానవతా దృక్పథంతో ఆలోచించి, డాక్టర్ల బృందంతో వైద్య సహాయాన్ని అందజేస్తున్నారు. కానీ ఇంకా నెల రోజులపాటు అత్యవసర విభాగంలోనే ఉంచి ఆయనకు వైద్య సేవలు అందించాల్సి ఉందని డాక్టర్లు తెలిపారు. ఈ స్థితిలో చేతిలో చిల్లిగవ్వ లేక ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతూ, హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రోగి ని నేతలు పరామర్శించారు. వెంకటేశ్వర్లు కుటుంబానికి మున్నూరు కాపు సంక్షేమ సంఘం జిల్లా కమిటీ అండగా ఉంటోందని తెలిపారు.డాక్టర్లతో మాట్లాడి,రోగి ఆరోగ్య పరిస్థితి ని అడిగి తెలుసుకున్నారు.

# స్ఫూర్తి ఫౌండేషన్ సౌజన్యంతో విద్యార్థులకు అల్పాహారం

**కల్లూరు జనవరి 18(ప్రజా జ్యోతి)**








హైదరాబాద్ స్ఫూర్తి ఫౌండేషన్ సౌజన్యంతో కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం ఇంగ్లీష్ మీడియం తెలుగు మీడియం నందు 60 మంది నిరుపేద విద్యార్థినీ విద్యార్థులు విద్యనభ్యసిస్తూ ఉన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రత్తిపాటి నివేదిత స్ఫూర్తి ఫౌండేషన్ హైదరాబాద్ వారిని సంప్రదించి వారిచే 60 రోజులకు అల్పాహారం 36 వేల రూపాయలు అందించటం జరుగుతున్నది అలాగే ఈ అల్పాహార కార్యక్రమాన్ని కల్లూరు మండల విద్యాశాఖ అధికారి పత్తిపాటి నివేదిత నోడల్ ఆఫీసర్ అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధులు వరక రామారావు పసుపులేటి వీర రాఘవయ్య పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు సూచనలు సలహాలు అందించి స్ఫూర్తి ఫౌండేషన్ హైదరాబాద్ అలాగే శిరీష,పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.ప్రభుత్వ ఉన్నత పాఠశాల స్టాప్,సెక్రటరీ మోదుగు వెంకటేశ్వరరావు పిల్లల్ని అభినందించి ఆశీర్వదించి స్ఫూర్తి ఫౌండేషన్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు అభినందనలు తెలియజేయడం జరిగినది. అలాగే గత సంవత్సరం ఎంబిబిఎస్ సీటు సాధించినటువంటి విద్యార్థిని విద్యార్థులకు చెక్కులను కూడా అందించడం జరిగినది.ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఫౌండేషన్ వాలంటీర్స్ ఉబ్బన బాబురావు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లో తిరుగులేని వ్యక్తిగా ఎన్టీఆర్ స్ఫూర్తి..

**-కాంగ్రెస్ పార్టీ నేత నారపోగు వెంకట్..**

**తల్లాడ, జనవరి 17 (ప్రజా జ్యోతి న్యూస్):**





లితెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని శనివారం హైదరాబాద్ ఎన్టీఆర్ ఘాట్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నేత, తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం మాజీ ఉపాధ్యక్షులు నారపోగు వెంకట్ హాజరై ఎన్టీఆర్ స్థూపానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ నటనతో పాటు రాజకీయాల్లో ఎన్టీఆర్ తిరుగులేని శక్తిగా రాణించి ప్రజలందరి మన్నలను పొందారని గుర్తు చేశారు. పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందించి ప్రజల జీవితాల్లో ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ఆయన ఎంతోమందికి స్ఫూర్తి ప్రదాత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోతు నరసింహారావు, ఇస్నపల్లి రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో భీమ జ్యువెల్స్ గ్రాండ్ న్యూ షోరూమ్ ని ప్రారంభించిన

-సినీనటి రీతు వర్మ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి





భారతదేశం మరియు యుఎఇ అంతటా 70 కి పైగా స్టోర్లను కలిగి ఉన్న భారతదేశంలోని ప్రముఖ రిటైల్ ఆభరణాల సంస్థ భీమ, తన అసాధారణమైన హస్తకళ, స్వచ్ఛతకు అచంచలమైన నిబద్ధతకు పెట్టింది పేరు.భీమ జ్యువెల్స్ తెలంగాణలోని ఖమ్మంలో తన కొత్త షోరూమ్ను ప్రారంభించినట్లు గర్వంగా ప్రకటించింది. శతాబ్దపు శ్రేష్ఠతను జరుపుకుంటూ, భీమ జ్యువెల్స్ సంప్రదాయాన్ని సమకాలీన చక్కదనంతో మిళితం చేయడం ద్వారా ఆభరణాల షాపింగ్ను పునర్నిర్వచించడం కొనసాగిస్తోంది. మేము 100 సంవత్సరాల విశ్వాసం మరియు శ్రేష్ఠతను స్మరించుకుంటున్న సందర్భంగా భీమ జ్యువెల్స్ ను ఖమ్మంకు తీసుకురావడానికి మేము సంతోషిస్తున్నాము అని భీమ జ్యువెల్స్ చైర్మన్ బి. బిందు మాధవ్ అన్నారు.ఈ మైలురాయి మా ప్రియమైన కస్టమర్ల విధేయత, మద్దతును ప్రతిబింబిస్తుంది. అచంచలమైన నమ్మకం తరతరాలుగా మాకు ప్రేరణగా అదనంగా, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ అభిషేక్ బిందుమాధవ్ ఇలా వ్యాఖ్యానించారు.ఈ షోరూమ్ అసాధారణమైన హస్తకళ, పారదర్శకత, కస్టమర్ల సంతృప్తి పట్ల మా శాశ్వత నిబద్ధతకు చిహ్నం. ఖమ్మం ప్రజలను భీమ జ్యువెల్స్ కుటుంబంలోకి స్వాగతించడానికి ఆభరణాల షాపింగ్ అనుభవాన్ని అందించడానికి మేము సంతోషిస్తున్నాము. ప్రత్యేకమైన గ్రాండ్ ఓపెనింగ్ ఆఫర్లు, భీమ జ్యువెల్స్ అనేక ప్రత్యేకమైన ప్రారంభ ప్రమోషన్లను అందిస్తోంది. గోల్డ్ జ్యువెలరీ బంగారు ఆభరణాలకు మేకింగ్ చార్జీలపై ఫ్లాట్ 35% తగ్గింపును పొందండి. కాలానుగుణ సంపదలకు అజేయమైన విలువను నిర్ధారిస్తుంది. ఓల్డ్ గోల్డ్ ఎక్స్ఛేంజ్ పాత బంగారు ఎక్స్ఛేంజ్ లలో గ్రాముకు అదనంగా 250 పొందండి – మీ కలెక్షన్ ను అప్గ్రేడ్ చేయడానికి ఇది సరైన అవకాశం. డైమండ్ జ్యువెలరీ: అద్భుతమైన వజ్రాల ఆభరణాల క్యారెట్ విలువపై 25% వరకు ఆదా చేయండి.సిల్వర్ జ్యువెలరీ మరియు ఆర్టికల్స్: అద్భుతమైన ఎంపికలైన వెండి జ్యువెలరీ మరియు ఆర్టికల్స్పు కిలో గ్రాముకు ఫ్లాట్ ?4,000 తగ్గింపు. అదనంగా, ఆభరణాల కొనుగోలుపై ఈ వేడుకల కాలంలో ఖచ్చితమైన బహుమతులు మరియు బంగారు నాణేలను గెలుచుకునే అవకాశం పొందండి.ఖమ్మంలోని భీమ జ్యువెల్స్ని సందర్శించండి. శతాబాల సంప్రదాయం ఆధునిక చక్కదనాన్ని కలుసుకున్న ఖమ్మంలోని భీమ జ్యువెల్స్ వారసత్వాన్ని అనుభవించండి భీమ జ్యువెల్స్ గురించి విశ్వాసం, స్వచ్ఛత మరియు నైపుణ్యం కలిగిన హస్తకళ వారసత్వాన్ని నిలబెట్టుకుంటూ, భీమ జ్యువెల్స్ ప్రయాణం 100 సంవత్సరాల పాటు కొనసాగుతుంది. భీమజ్యువెల్స్ వంటి విశిష్ట చరిత్రను కొన్ని ఆభరణాల బ్రాండ్లు మాత్రమే కలిగి ఉన్నాయి. 1925లో అల్లెప్పీలో స్థాపించబడిన కె. లక్ష్మీనారాయణ భట్టర్, భీమ భట్టర్ గా ప్రసిద్ధి చెందారు ఒక దార్శనిక ఆభరణాల వ్యాపారి, సహజమైన వ్యవస్థాపకుడు అంకితభావంతో కూడిన దాత ఈ బ్రాండ్ డైమండ్, గోల్డ్, సిల్వర్ జ్యువెలరీలో స్థిరంగా ప్రమాణాలను నెలకొల్పింది. కేరళలో రిటైల్ స్టోర్ను స్థాపించిన మొట్టమొదటి ఆభరణాల సంస్థ భీమ మరియు హాల్మార్కింగ్, బార్కోడింగ్, ఐ ఎస్ ఓ సర్టిఫికేషన్ మరియు అసాధారణమైన కస్టమర్ సేవ వంటి పరిశ్రమ ఆవిష్కరణలకు నాయకత్వం వహించి, సాటిలేని విధేయత మరియు సద్భావనను సంపాదించింది. చైర్మన్ బిందు మాధవ్ నాయకత్వంలో, భీమ జ్యువెల్స్ ఆధునిక, పెద్ద-ఫార్మాట్ జ్యువెలరీ షోరూమ్ లను పరిచయం చేస్తూ అద్భుతమైన ఎత్తులను అధిగమించింది. సరోజిని బిందు మాధవ్ దార్శనికతతో పాటు ఆయన మార్గదర్శకత్వం ఆభరణాలను ఎలా సేకరించాలి, ధర నిర్ణయించాలి,విక్రయించాలి అనే దానిని పునర్నిర్వచించింది. మేనేజింగ్ డైరెక్టర్ అభిషేక్ బిందుమాధవ్ భీమ కుటుంబంలోని మూడవ తరానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇతర దక్షిణాది రాష్ట్రాలు యుఎఇలలో విస్తరణకు నాయకత్వం వహిస్తున్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాలను ఏకీకృతం చేయడం బలమైన కార్పొరేట్ నిర్మాణాన్ని స్థాపించడం , ఆయన భీమ జ్యువెల్స్ స్థానాన్ని పరిశ్రమ నాయకుడిగా పటిష్టం చేశారు.

# సిపిఎం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి

-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు: మాచర్ల భారతి

పెనుబల్లి , జనవరి 18, ప్రజాజ్యోతి :




పెనుబల్లి మండల కేంద్రములోని చలమాల సూర్యనారాయణ భవనంలో శనివారం సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం నల్లమల అరుణ ప్రతాప్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి మాట్లాడుతూ మహాసభలు ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డిలో జరగనున్నాయని. రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్ద కాలం గడిచిన ప్రజా సమస్యల పరిస్థితి ఎక్కడేసిన గొంగడి అక్కడే అన్న విదంగా ఉందని సమస్యల పరిష్కారం కోసం మహాసభల్లో సమగ్రంగా చర్చించనున్నట్లు తెలిపారు. రాష్ట్రం సమగ్రంగా అభివృద్ధి చెందాలి అంటే వ్యవసాయ రంగం పరిశ్రమిక రంగం మరింత అభివృద్ధి చెందాలని, విద్య వైద్యం ఉపాధి అందరికీ అందుబాటులోకి రావడం, గ్రామాల్లో పట్టణాల్లో మౌలిక వసతుల సాధన కోసం ఈ మహాసభల్లో పోరాటాల రూపకల్పన చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు చలమాల విట్టల్ రావు, పెనుబల్లి మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, పార్టీ మండల కమిటీ సభ్యులు మిట్టపల్లి నాగమణి, చెమట విశ్వనాథం, భూక్య ప్రసాద్, చలమాల నరసింహారావు, కండెసత్యం, చిలక రామచంద్రు, కలకోట అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజానాట్యమండలి నేత కుంజా వెంకన్న మృతి.

-నివాళులర్పించిన సిపిఎం నాయకులు.



కారేపల్లి,జనవరి18,ప్రజా జ్యోతి: ప్రజానాట్యమండలి కళాకారుడు సింగరేణి మండలం ఎర్రబోడుకు చెందిన సిపిఎం సభ్యుడు కుంజా వెంకన్న(46) శనివారం మృతి చెందారు కొంతకాలంగా అనారోగ్యం తో బాధపడుతున్న ఆయనను ఖమ్మం ఆసుపత్రిలో చేర్పించి చికిత్స నిర్వహిస్తుండగా శనివారం మృతి చెందారు. మూడు సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో కాలు విరిగింది. అప్పటినుండి అనారోగ్య సమస్యలతో కుంజా వెంకన్న ఇబ్బందులు పడుతున్నారు. బిల్డింగ్ వర్కర్ కూడా అయిన వెంకన్న ప్రజానాట్యమండలి కళాకారుడుగా సిపిఐ(ఎం) కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొని ప్రజలను ఉత్తేజితులను చేసేవాడు. మృతుడు వెంకన్న కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుంజా వెంకన్న మృతదేహాన్ని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే. నరేంద్ర, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ, సీపీఎం నాయకులు వజ్జా రామారావు, రేగళ్ల మంగయ్య పండగ కొండయ్య, దమ్మాలపాటి ప్రభాకర్, కురసం శ్రీను, కరపటి సీతారాములు, బోనగిరి యాదగిరి, కరకపల్లి రాజమల్లు, ఈసం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు నర్సింగ్ శ్రీనివాసరావు, కుర్సం సత్యనారాయణ, కడియాల సుధాకర్, బీఆర్ఎస్ నాయకులు అడపా పుల్లారావు కడియాల రాజు తదితరులు సందర్శించి మృతదేహంపై పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

# దత్తత తీసుకున్న కుటుంబాలను ఆదుకుంటా

-బహుజన సేవా సమితి అధ్యక్షులు మోదుగు బాలకృష్ణ..



తల్లాడ, జనవరి 17 (ప్రజా జ్యోతి న్యూస్): బహుజన సేవా సమితి ఆధ్వర్యంలో తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన నిరుపేద వృద్ధులకు శనివారం నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మోదుగు బాలకృష్ణ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో కొన్ని కుటుంబాలను, వృద్ధులను దత్తత తీసుకున్నామని, అందులో భాగంగా నిత్యవసర సరుకులను పంపిణీ చేసినట్లు తెలిపారు. మండలంలో సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని వెల్లడించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన సేవా సమితి సభ్యులు బోణాశి శ్రీనివాసరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో దంపతులు ఆత్మహత్య.

-చెరువులోకి దూకి ఆత్మహత్య.



సత్తుపల్లి జనవరి18 ప్రజా జ్యోతి.

ఆర్థిక ఇబ్బందులు తాళలేక, ఓ దంపతులు చెరువులోకి దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం చోటుచేసుకుంది. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని బుగ్గపాడు గ్రామానికి చెందిన పంతంగి కృష్ణారావు (55) పంతంగి సీత (53) ఆటో డ్రైవర్ గా జీవనం సాగిస్తున్నారు. వారికి ముగ్గురు కూతుర్లు కాగా వారికి వివాహం చేసినారు. గత కొంతకాలంగా ఆర్థిక సమస్యలతో మనోవేదనకు గురి అవుతున్నారు. శుక్రవారం బుగ్గపాడు శివాలయ ఎదురుగా ఉన్న చెరువులోకి దంపతులు వెళ్లి ఆత్మహత్య కు పాల్పడ్డారు. శనివారం ఉదయం చెరువులో మృతదేహాలు కనపడటంతో,స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని మృతదేహాలను బయటకు తీసి పంచనామా నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ని మర్యాదపూర్వకంగా కలిసిన యువజన కాంగ్రెస్ నాయకులు



పాలేరు జనవరి18 ప్రజా జ్యోతి

అమెరికా పర్యటన ముగించుకుని స్వదేశానికి విచ్చేసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ని పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు ఖమ్మం నగరంలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బానోత్ కిరణ్ ఉపాధ్యక్షుడు గుగులోతు మోహన్, తిరుమలాయపాలెం యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ అజ్మీర మోహన్, చీకటి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మహేష్ నీకు జోహార్లు. ప్రాణధాతకు అభినందనలు.

-తాను చనిపోయి నలుగురికి పునర్జన్మనిచ్చిన చేగొమ్మ యువకుడు.

-అవయవదానం తో చిరంజీగా నిలిచిన బుర్ర మహేష్

-శోకసముద్రం లో చేగోమ్మ గ్రామ వాసులు

పాలేరు జనవరి18 ప్రజా జ్యోతి



తాను ప్రమాదవశాత్తు చనిపోయి తన అవయవాలు నలుగురికి దానం చేసి పునర్జన్మనిచ్చిన మహెూన్నత్తులు వివరాల్లోకి వెళ్ళితే.పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలంలోని చేగొమ్మ గ్రామానికి చెందిన యువకులడు బుర్ర మహేష్ తాను బుధవారం ఉదయం తన పొలం దగ్గర పని ముగించుకొని తిరిగు ప్రయాణమై చేగొమ్మ వెళు తున్న క్రమంలో ప్రమాదావశాత్తు మోటార్ సైకిల్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఖమ్మం ఆసుపత్రికి చేరారు. మెరుగైన వైద్యంకోసం హైదరాబాద్ తరలించాగా గత నాలుగు రోజుల నుండి బ్రెయిన్ డెడ్ అయి కోమాలో ఉండగా. బ్రతకడం కష్టం అని వైద్యులు తేల్చి చెప్పారు. కాగా పుట్టెడు దుఃఖంలో ఉండి కొడుకుని కోల్పోయి కూడా అతని తల్లీ తండ్రులు మరో నలుగురికి ప్రాణం నిలిపి వారిలో తన కొడుకుని చూసుకొంటామని భావించిన వారు శనివారం కుమారుడి అవయవాలు దానం చేయడానికి అంగీకరించటం గొప్ప మానవతకు తార్కానంగా పేర్కొనవచ్చు. అతడి ప్రధాన అవయాలు నలుగురి దానం చేసి వారికీ పునర్జన్మనిచ్చారు.ఈ విషయం తెలుకొన్న చేగోమ్మ గ్రామ ప్రజానీకం బంధువులు , మిత్రులు ఒక పక్క పుట్టెడు దుఃఖంలో ఉంటూ మరో పక్క నలుగురికి ప్రాణదానం చేయడానికి ముందుకు వచ్చిన మృతుడి తల్లిదండ్రులను వేనోళ్ళ కొనియాడుతున్నారు.అవయవాల దానం అనంతరం మృతుడి పార్థీవ దేహాన్ని శనివారం మధ్యాహ్నం చేగొమ్మ క్రాస్ రోడ్డు వరకు తీసుకొని రాగ బంధు, మిత్రులు చేగొమ్మ





క్రాస్ రోడ్డు నుండి పెద్ద ఎత్తున బానసంచా కాలుస్తూ డిజే సౌండ్ సిస్టమ్తొ వందలాది మంది అశ్రుతనయనాల మధ్య బారీ బైకుల్లో ఊరేగింపుగా దాదాపు మూడు కిలో మీటర్ల మేర తీసుకెళ్లి దహన సంస్కారాలు గావించాయి. ఎక్కడ చుసిన పెద్ద ఎత్తున మహేష్ అమర్ రహేగాఅంటూ దిక్కులు పిక్కెటిల్లేలా (మారుమోగేలా) నినాదాలు చేశారు. ఏది ఏమైనా మాములు గ్రామీణ ప్రాంతంలో పుట్టి, మధ్యతరగతి కుటుంబంలో పెరిగి ఒక వైపు పుట్టెడు దుఃఖం లో ఉండి ఆదర్శవంతమైన నిర్ణయం తీసుకోవడంతో ఆ తల్లీ దండ్రులయినా వీరబాబు దంపతులకు ప్రతీ ఒక్కరూ కంటతడి పెట్టుకొని అభినందించటం విశేషంగా చెప్పవచ్చు.

# రోడ్డు ప్రమాదంలో సిపిఎం నేత రేపాకుల వెంకన్న మృతి

తిరుమలాయపాలెం, జనవరి 18, ప్రజా జ్యోతి :



రోడ్డు ప్రమాదంలో సిపిఎం నేత మృతి చెందిన సంఘటన శనివారం జరిగింది వివరాలు ఇలా ఉన్నాయి మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామపంచాయతీ శివారు పాపాయి గూడెం గ్రామానికి చెందిన సిపిఎం మండల కమిటీ సభ్యులు రేపాకుల వెంకన్న 54 సంవత్సరాలు శనివారం ఉదయం తన స్వ గ్రామమైన పాపాయి గూడెం తన ఇంటి నుండి రఘునాధపాలెం మండలం వి.వి పాలెం తన బంధువుల ఇంట్లో శుభకార్యానికి వెళ్లి తిరిగి తన మోటార్ సైకిల్ పై పాపాయి గూడెం బయలుదేరి వస్తుండగా ఖమ్మం ఈనాడు ఆఫీస్ సమీపంలో వెళ్లేసరికి ఎదురుగా వస్తున్న మోటార్ సైకిల్ తన మోటార్ సైకిల్ ను బలంగా ఢీకొట్టడంతో రేపాకుల వెంకన్న కు బలమైన గాయాలు తగలి అక్కడికక్కడే మృతి చెందాడు వెంటనే పోలీసులు మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు వెంకన్న మృతి వార్త తెలుసుకున్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్, సిపిఎం పాలే డివిజన్ కార్యదర్శి బండి రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు యర్ర శ్రీనివాసరావు, సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, తిరుమలాయపాలెం సొసైటీ డైరెక్టర్ చల్లా వెంకటేశ్వర్లు, మండల నాయకులు పప్పుల ప్రసాద్, పద్మనాబుల సుధాకర్, అంగిరేకుల నరసయ్య, పిండిప్రోలు సిపిఎం శాఖ కార్యదర్శి దొడ్డ లింగస్వామి, ఎడ్ల ముత్తయ్య, పాపాయిగూడెం శాఖ కార్యదర్శి జాల ఉమేష్, పప్పుల ఉపేందర్, నాగటి సురేష్, దొండేటి నిర్మల్ రావు, కొలిచలం స్వామి, రామన బోయిన రవి, చామకూరి వీరయ్య, పిట్టల పాపారావు, సొంటి వెంకటేశ్వర్లు, గుంటి వీరన్న, ఉప్పల గోపాలకృష్ణయ్య, గుంటి ఉపేందర్, జాల చింటూ, రేపాకుల రాధాకృష్ణ, మిర్యాల రామారావు, పిడియాల లక్ష్మీనారాయణ, జాల కన్నయ్య, పీడియాల ఉపేందర్, తదితరులు వెంకన్న పార్థీవ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

# రైతులు అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం మట్టా.





-రైతులకు బోనస్ రూపంలో 70.79 కోట్లు ఖాతాల్లో జామ.

సత్తుపల్లి జనవరి18 ప్రజా జ్యోతి.

రైతులకు మరింత సేవలు అందించి,వారి అభివృద్ధికి తోడ్పడాలని కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అన్నారు. శనివారం వ్యవసాయ శాఖ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు ఆధ్వర్యంలో వ్యవసాయ కార్యాలయం లో డైరెక్టర్ తో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా డాక్టర్ మట్టాను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి చేకూరుతుందని, సీఎం రేవంత్ రెడ్డి రైతులకు బోనస్ రూపంలో 70.79 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేసిన తెలంగాణలోని ఏకైక ముఖ్యమంత్రి అని అన్నారు. రైతుల సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని, అందరూ మంచి నిర్ణయాలు తీసుకొని రైతులకు మరింత సేవలు చేయాలని తెలిపారు. రైతు అభివృద్ధి పథంలో ఉంటేనే రాష్ట్రం, దేశం ముందంజలో ఉంటుందని అన్నారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆయనను ఘనంగా సన్మానించి సత్కరించారు. అదేవిధంగా రైతులు కావలసిన పనుల నిమిత్తం తీర్మానాలు చేశారు. డైరెక్టర్లను మట్టా శాలవాలతో అందరినీ సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గొర్ల వెంకట అప్పారెడ్డి, డైరెక్టర్లు రైతులు పాల్గొన్నారు.

# సమంతశ్రీ ని ఆశీర్వదించిన మట్టా.



సత్తుపల్లి జనవరి18 ప్రజా జ్యోతి.

మండల పరిధిలోని రేజర్ల గ్రామానికి చెందిన ఆకుల ముత్యం,సీతామహాలక్ష్మి గారి కుమార్తె సమంతశ్రీ నూతన వస్త్రాలంకరణ వేడుకలు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఆనంద్ బాబు,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, జక్కుల ప్రభాకర్, పాల్ జోషి, మట్టా చెన్నారావు, ఖలీల్, దొడ్డా శ్రీనివాసరావు తదితరులున్నారు.

# ఎన్టీఆర్ వర్ధంతికి ఘన నివాళి



ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి

స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా శనివారం కేతినేని హరిశ్చంద్ర ( తెలుగుదేశం పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి ) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ముందుగా ఉదయం 9 గంటలకు పార్టీ మాజీ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ఖమ్మం పార్టీ కార్యాలయంలో అన్న విగ్రహానికి పూలమాల వేసి, ర్యాలీగా బయలుదేరి బైపాస్ రోడలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ప్రత్యేక ఆహ్వానితురాలు రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి ఈ కార్యక్రమానికి విచ్చేసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల ఘనంగా నివాళు లర్పించారు, ఈ సందర్భంగా రేణుక చౌదరి మాట్లాడుతూ, తను శనివారం ఈ స్థితికి రావడానికి ఎన్టీఆర్, తెలుగుదేశం పార్టీ పెట్టిన రాజకీయ బిక్షేనని, తనకి ఎన్టీఆర్ తో ఉన్న జ్ఞాపకాలని పంచుకున్నారు.గత నాలుగు సంవత్సరాలుగా తను ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమానికి హాజరవుతున్నానని, ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్న కేతినేని హరీష్ చంద్ర ని ప్రత్యేకంగా అభినందించారు .అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన " మహా అన్నదాన కార్యక్రమాన్ని" రేణుక చౌదరి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కసభ్యులు కేతినేని హరీష్, కన్నేటి పృధ్వి, బైరు అప్పారావు, నాగండ్ల లక్ష్మణ్, చింతనిప్పు నాగేశ్వరావు,బోయిన వెంకన్న, అన్న అభిమానులు





పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మహా అన్నదాన కార్యక్రమానికి వేలాదిమంది ప్రజలు రావడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# శతాధిక వృద్ధురాలు మేకల మల్లమ్మ మృతి



తిరుమలయపాలెం, జనవరి 18, ప్రజా జ్యోతి :

శతాధిక వృద్ధురాలు మేకల మల్లమ్మ మృతి కుటుంబానికి తీరని లోటని తహశీల్దార్ పివి.రామకృష్ణ అన్నారు. తిరుమలాయపాలెం మండలంలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు మేకల నాగరాజు నాయనమ్మ మేకల మల్లమ్మ (101) శనివారం ఉదయం వయోభారంతో ఆమె స్వగృహంలో స్వర్గస్తులయ్యారు. ఈ సందర్భంగా ఆమె భౌతికకాయాన్ని తహసిల్దార్ పివి.రామకృష్ణ సందర్శించి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. మల్లమ్మ మనవళ్లు మేకల యాదగిరి, సత్యనారాయణ, నాగరాజు, శేఖర్ లను పరామర్శించి ఓదార్చారు. కాగా మల్లమ్మ అంతిమ యాత్ర స్వగృహం నుండి వ్యవసాయ క్షేత్రం వరకు భారీ జన సందోహం నడుమ కొనసాగింది. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు రామనబోయిన వెంకటేశ్వర్లు, పులుగుజ్జు వెంకటస్వామి, వెంకటేశ్వర్లు, మేకల మల్లయ్య, రాజాలు, సిద్ధయ్య,బంధువులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

-ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు అర్హుల నుండి నూతన దరఖాస్తుల స్వీకరణ

-అర్హులు పథకాలకు ఎంపిక కాలేదని ఎవరూ ఆందోళన పడవద్దు

-నూతన పథకాల అమలుపై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

గణతంత్ర దినోత్సవం నుంచి ప్రభుత్వం అమలు చేసే నూతన కార్యక్రమాలకు లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, ప్రజలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ వంటి నాలుగు కార్యక్రమాలను ప్రభుత్వం జనవరి 26 నుంచి అమలు చేస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకాలను అందించే బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. గ్రామసభల ద్వారా ఈ పథకాలకు ప్రాథమిక అర్హుల ఎంపిక జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం చేపట్టబోయే నాలుగు కార్యక్రమాలకు అర్హుల ఎంపిక నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, ఈ పథకాలకు ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని వారు ఎవరైనా ఉంటే గ్రామ సభలలో లేదా ఎంపీడీవో, తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రాలలో తమ దరఖాస్తులను సమర్పించవచ్చని, ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో ఉన్న 1077 కంట్రోల్ రూమ్ నెంబర్ కు ఫోన్ చేసి కూడా తమ దరఖాస్తులు సమర్పించవచ్చని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం అమలు చేసే పథకాలు అందుతాయో లేదో అని ప్రజలకు ఆందోళన అవసరం లేదని, ఈ పథకాలకు ఎక్కడ డెడ్ లైన్ లేదని, ప్రాథమిక జాబితాలో పేరు లేనంత మాత్రాన ఎవరు ఆందోళన చెందవద్దని, పథకాలకు అర్హత ఉన్నట్లు భావిస్తే వెంటనే దరఖాస్తును సమర్పించాలని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి నూతన అర్హులను ఎంపిక చేసి పథకం అమలు చేస్తామని, ఈ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మంచు మనోజ్ కు నోటీసులు

జనవరి18 ప్రజా జ్యోతి



రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ను కలిసిన మనోజ్.. గత రెండు రోజులుగా మంచు కుటుంబంలో మళ్లీ కొనసాగుతున్న వార్.. మోహన్ బాబు ఫిర్యాదుతో మంచు మనోజ్ కు నోటీసులిచ్చిన రంగారెడ్డి జిల్లా కలెక్టర్.. లీగల్ టీంతో రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కు చేరుకున్న మనోజ్.. అదనపు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ను కలిసిన మనోజ్.. ఆస్తుల వివాదంపై చర్చించిన మనోజ్..

# అర్హులైన నిరుపేదలందరికీ రేషన్ కార్డు లు ఇవ్వాలని

-తహసిల్దార్ కీ వినతిపత్రం అందించిన అఖిల పక్ష నాయకుల డిమాండ్.



తిరుమలాయపాలెం, జనవరి 18, ప్రజా జ్యోతి :

తిరుమలాయపాలెం మండలంలో ఉన్న వివిధ గ్రామాల ప్రజలు నిరుపేదలుగా చాలామంది ఉన్నారు, కొత్తగా పెళ్లిళ్లు అయి, పిల్లలు ఉండి , సొంత కుటుంబంగా జీవనం పొందుతున్నారు, అలాగే కొన్ని రోజుల క్రితం జరిపిన సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ, కులగనన సర్వేలో ఎన్యూమరేషన్ బ్లాక్, లో కుటుంబాలుగా విడివిడిగా, ఇండ్లను వేరుచేసి, సర్వే చేసినారు, ఆ సర్వేలో రేషన్ కార్డులు లేవని చాలామంది ప్రజలు తెలిపినారు, అలాగే ప్రజా పాలన లో గత ప్రభుత్వంలో కూడా దరఖాస్తు చేసి ఉన్నారు, పై అధికారుల ద్వారా వచ్చిన లిస్టులో, కొందరి పేర్లు మాత్రమే వచ్చి, రేషన్ కార్డుకు అర్హులై ఉన్న వారి పేర్లు కొందరివి రాలేదు, దీని ద్వారా ప్రభుత్వం అందించే ప్రతి పథకం కు, రేషన్ కార్డు ప్రామాణికం అని తెలపడంతో, రేషన్ కార్డు లిస్టులో పేరులేని అర్హులై ఉన్న వారు నష్టపోతారు, కావున కలెక్టర్, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తక్షణమే స్పందించి, గ్రామ సభలు ప్రారంభం కాకమునుపే, రేషన్ కార్డు లిస్టులో పేర్లు రానివారి నుండి దరఖాస్తులు స్వీకరించి, గ్రామ సభలలో వీటిపై కూడా విచారణ చేసి అందరితోపాటు గా, రేషన్ కార్డు ఇవ్వాలని, లేని పక్షం లో, ప్రభుత్వం చేసే తప్పిదలను ప్రజల కు తెలిపి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో, అధికార పార్టీ తగిన గుణపాఠం ప్రజలే చెపుతారని తెలుపుతూ తిరుమలాయపాలెం మండలంలోని టిఆర్ఎస్ , డి.ఎస్.పి , సిపిఎం , డి.ఎస్.పి పార్టీల ఆధ్వర్యంలో తాసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో, బి.ఆర్.ఎస్. మండల నాయకులు గంట కృష్ణ, గుగ్గిళ్ళ అశోక్, మండల సంయుక్త కార్యదర్శి పోలెపొంగు వెంకటేశ్వర్లు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, జిల్లా నాయకులు ఎర్ర శ్రీకాంత్, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి దాసరి మహేందర్, నెర్సుల వెంకటేష్, బి.ఎస్.పి జిల్లా నాయకులు ఎన్నబోయిన రమేష్, పాలేరు అసెంబ్లీ అధ్యక్షులు మట్టే నాగేశ్వరరావు, పాలేరు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కొమ్ము పూలే, డివిజన్ నాయకులు పోలెపొంగు మల్సూర్, డి.ఎస్.పి మండల నాయకులు నేలమర్రి సురేష్ మహారాజ్, పల్లెల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభ లు విజయవంతం చెయ్యాలి.

-సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్

పాలేరు జనవరి18 ప్రజా జ్యోతి

కూసుమంచి మండలం జుజ్జులరావు పేట గ్రామంలో సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలని విస్తృత ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ డివిజన్ మండల గ్రామస్థాయి నాయకత్వం ప్రజల నుండి అపురూపమైన స్పందన లభిస్తుంది మహాసభలు విజయవంతం కోసం భవిష్యత్తు కార్యక్రమాల విజయవంతం కోసం ప్రజల వద్ద నుండి హార్దిక హార్దికంగా సహాయ సహకారాలు అందిస్తున్నారు. సిపిఐఎం పార్టీకి రానున్న రోజుల్లో పూర్వ వైభవం వస్తుందని ఈ సందర్భంగా పాల్గొన్న పార్టీ మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు ఎడవల్లి రమణారెడ్డి,కల్లూరి గూడెం మాజీ సొసైటీ చైర్మన్ వెల్లంపల్లి అశోక్, శాఖ కార్యదర్శి తాటి నరసింహారావు, మండల నాయకులు పడిశాల శేషయ్య, ఎస్ కే బాబు గ్రామ నాయకులు దాట్ల ప్రసాద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# చింతగూడెంలో వ్యవసాయేతర భూముల సర్వే







పెనుబల్లి, జనవరి 18, ప్రజాజ్యోతి :

పెనుబల్లి మండల పరిధిలోని చింతగూడెం గ్రామంలో శనివారం మండల రెవెన్యూ, వ్యవసాయ, ఇంటెలిజన్స్ అధికారులు వ్యవసాయేతర భూములను సర్వే చేసారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా పథకానికి సాగు భూములకు మాత్రమే వర్తిస్తుంది కావున వ్యవసాయత్ర భూములను పథకం నుండి తొలగించడానికి సర్వే నిర్వహించబడుతుందన అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారిణి హర్ష నందిని, మండల ఆర్.ఐ భాస్కర్, ఇంటెలిజన్స్ అధికారి సుబ్బారావు, పెనుబల్లి మండలం వ్యవసాయ అధికారి ప్రసాద రాజు, మరియు తహసిల్దార్ గంట ప్రతాప్ లు పాల్గొన్నారు.

